
DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, జనవరి 19, 2026

# పుణ్య గోదావరికి 'నదీ హారతి'.. భక్తి పారవశ్యంలో భద్రాద్రి

- కోటి తీర్థాల సంగమం.. గోదావరి మహిమ అపారం
- వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా హారతి కార్యక్రమం
- నదిని దైవంగా భావించడం భారతీయ సంస్కృతి - కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2 లో





- ఖమ్మం నుంచి మేడారానికి హెలిక్యాప్టర్ ప్రయాణం
- సీఎం-మంత్రులకు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం
- సీతక్క, కలెక్టర్, ఎస్పీ స్వాగతం
- నేరుగా పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనానికి సీఎం
- సీసీ కెమెరాల పనితీరుపై సమీక్ష
- ఏఐ టెక్నాలజీతో భద్రతా ఏర్పాట్లు
- జాతర నిర్వహణపై సీఎం సంతృప్తి
- ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- గద్దెల చుట్టూ సీఎం పరిశీలన
- మేడారం కేంద్రంగా మంత్రివర్గ భేటి
- హరితా హోటల్ చర్చలకు వేదిక
- మంత్రుల మధ్య ఉత్కంఠ వాతావరణం
- క్యాబినేట్‌కు ముసాయిదా బిల్లు పంపిణీ
- ఆరు కీలక అంశాలపై చర్చ
- మున్సిపల్ ఎన్నికలు చర్చలో
- బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక ఫోకస్
- కులాలవారీగా చర్చించాలని సీఎం సూచన

# అడవిబాట పట్టిన రేవంత్ సర్కార్

## చరిత్రలోనే తొలిసారి మేడారంలో మంత్రివర్గ సమావేశం – సంచలనం

గ్రామాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవిబాట పట్టింది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యులతో కలిసి హెలిక్యాప్టర్‌లో మేడారానికి చేరుకొని, చరిత్రలోనే తొలిసారి మేడారం కేంద్రంగా మంత్రివర్గ సమావేశం నిర్వహించడం రాజకీయంగా కీలక పరిణామంగా మారింది. ఖమ్మం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం 5.30 గంటలకు హెలిక్యాప్టర్‌లో మేడారానికి బయలుదేరారు. మేడారం హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఎస్పీ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

2 లో

ఏటూరునాగారం క్రైమ్,జనవరి 18,డిడి9 వార్త



## విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

- సీఎం రేవంత్ రెడ్డి
- నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు
- కోట్లాది రూపాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం

5 లో

## అభివృద్ధిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి



- రెండేళ్ల సమయంలో రూ.350 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం..
- మరో రూ.150 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకి జీవో లు తీసుకొచ్చాం..
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు నేతల తప్పుడు ఆరోపణలు
- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు మీకు బుద్ధి చెప్పడం ఖాయం.. అన్ని వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

6 లో



## అక్రమ తూకాలపై కొరడా

- మాంసం, చేపల దుకాణాలపై దాడులు
- కొత్తగూడెం, అన్నపురెడ్డిపల్లిలో ఆకస్మిక తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘించిన 12 దుకాణాలపై కేసులు నమోదు
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: తూనికల శాఖ అధికారి మనోహర్ హెచ్చరిక

8 లో




# అడవిబాట పట్టిన రేవంత్ సర్కార్



- చరిత్రలోనే తొలిసారి మేడారంలో మంత్రివర్గ సమావేశం – సంచలనం
- ఖమ్మం నుంచి మేడారానికి హెలిక్యాప్టర్ ప్రయాణం
- సీఎం–మంత్రులకు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం
- సీతక్క, కలెక్టర్, ఎస్పీ స్వాగతం
- నేరుగా పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనానికి సీఎం
- సీసీ కెమెరాల పనితీరుపై సమీక్ష
- ఏఐ టెక్నాలజీతో భద్రతా ఏర్పాట్లు
- జాతర నిర్వహణపై సీఎం సంతృప్తి
- ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- గద్దెల చుట్టూ సీఎం పరిశీలన
- మేడారం కేంద్రంగా మంత్రివర్గ భేటి
- హరితా హోటల్ చర్చలకు వేదిక



- మంత్రుల మధ్య ఉత్కంఠ వాతావరణం
- క్యాబినేట్‌కు ముసాయిదా బిల్లు పంపిణీ
- ఆరు కీలక అంశాలపై చర్చ
- మున్సిపల్ ఎన్నికలు చర్చలో
- బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక ఫోకస్
- కులాలవారీగా చర్చించాలని సీఎం సూచన

**ఏటూరునాగారం క్రైమ్,జనవరి 18,డిడి9 వార్త**

గ్రామాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవిబాట పట్టింది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యులతో కలిసి హెలిక్యాప్టర్‌లో మేడారానికి చేరుకొని, చరిత్రలోనే తొలిసారి మేడారం కేంద్రంగా మంత్రివర్గ సమావేశం నిర్వహించడం రాజకీయంగా కీలక పరిణామంగా మారింది.

ఖమ్మం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం 5.30 గంటలకు హెలిక్యాప్టర్‌లో మేడారానికి బయలుదేరారు. మేడారం హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఎస్పీ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

హెలిప్యాడ్ నుంచి నేరుగా గద్దెల సమీపంలోని పోలీసు కమాండ్ కంట్రోల్ భవనానికి చేరుకున్న సీఎం, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఏఐ ఆధారిత నూతన భద్రతా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. జాతర సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, ప్రమాదాల నివారణ, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపడుతున్న చర్యలను పోలీసు ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు. కంట్రోల్ రూమ్ ద్వారా మొబైల్ బృందాల సమాచారంతో వెంటనే చర్యలు తీసుకునే విధానం బాగుందని సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

**గద్దెల దర్శనం అనంతరం హరితా హోటల్‌కు పయనం**

గద్దెలను పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యులతో కలిసి సమీపంలోని హరితా హోటల్‌కు బయలుదేరారు. హరితా హోటల్‌కు మొత్తం క్యాబినేట్ రావడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. దట్టమైన అటవీ ప్రాంతంలో నిర్మించిన హరితా హోటల్ ఆర్కిటెక్చర్‌ను చూసి మంత్రులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హోటల్ ఆవరణ పోలీసు అధికారులు, మంత్రుల సందడితో కోలాహలంగా మారింది.

**మేడారం కేంద్రంగా క్యాబినేట్ భేటి**

హరితా హోటల్‌లో సీఎం నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై మంత్రులకు ముందుగానే ముసాయిదా బిల్లులు, ఫైళ్లు పంపిణీ చేశారు. శాసనసభా వ్యవహారాల నిర్వహణ బాధ్యతలను ఒక సీనియర్ నాయకుడికి అప్పగించినట్లు సమాచారం.

సుమారు గంటపాటు సాగిన ఈ భేటీలో ఆరు కీలక అంశాలపై చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లు ముఖ్యంగా చర్చకు వచ్చాయి. ఈ అంశాలపై కులాల వారీగా సమగ్రంగా చర్చించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది తొలి సమావేశం కావడంతో నిదానంగా, స్పష్టతతో చర్చించాలన్నారు.

జాతర అనంతరం ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా నిర్ణయాలు అమలు చేయాలని సీఎం ఆదేశించారు. నేడు గద్దెల విస్తరణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, మేడారం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈ సమావేశం ద్వారా స్పష్టమైంది.

మేడారంలో తొలిసారి మంత్రివర్గ సమావేశం నిర్వహించడం తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక సంచలనాత్మక అడుగుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పుణ్య గోదావరికి 'నదీ హారతి'.. భక్తి పారవశ్యంలో భద్రాద్రి

- కోటి తీర్థాల సంగమం.. గోదావరి మహిమ అపారం
- వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా హారతి కార్యక్రమం
- నదిని దైవంగా భావించడం భారతీయ సంస్కృతి - కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం, జనవరి 18 (డిడి9 వార్త):**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాద్రి క్షేత్రంలో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రీరామచంద్రమూర్తి దివ్య సన్నిధిలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం కోటి తీర్థాలు కొలువై ఉంటాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి భద్రాచలం గోదావరి తీరంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన 'గోదావరి నదీ హారతి' కార్యక్రమంలో ఆయన భక్తులతో కలిసి పాల్గొన్నారు.

**వేదకాలం నుంచే నదీ ఆరాధన**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో ప్రకృతిని దైవంగా భావించి పూజించడం విశిష్టమైన సంప్రదాయమన్నారు. "వేదకాలం నుంచే గోదావరిని మనం తల్లిగా భావిస్తున్నాం. రామాయణ కాలంలో సీతాదేవి సైతం గోదావరిని దేవతగా ప్రార్థించిందని వేద పండితులు చెబుతుంటారు. మానవ జీవనానికి ఆధారం నదులేనని, వాటిని కాపాడుకోవడం మన బాధ్యత" అని ఆయన పిలుపునిచ్చారు.

**ఆధ్యాత్మిక సందడి.. మార్మోగిన రామనామం**

అర్చక స్వాములు శంఖనాదం చేస్తూ, పుష్పాలను నదికి సమర్పిస్తూ వైభవంగా హారతిని నిర్వహించారు. మండుతున్న కర్పూర నీరాజనాల వెలుగులో గోదావరి తీరం ధగధగలాడింది. ఈ క్రమంలో



భక్తులు చేసిన "రామ లక్ష్మణ జానకి.. జైబోలో హనుమాన్ కి" అనే జయజయ ధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగింది. నదీ హారతి ప్రాముఖ్యతను అర్చకులు వివరించగా, భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ దామోదర్ రావు, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, రవీందర్, గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, వేద పండితులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా 30వ వర్ధంతి నివాళి

- **టిడిపి సీనియర్ నేత,ఫరూక్ నగర్ మండల మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి18)...**

షాద్ నగర్ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా 30వ వర్ధంతి నివాళి టిడిపి సీనియర్ నేత, ఫరూక్ నగర్ మండల మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. షాద్ నగర్ చౌరస్తాలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన కథానాయకుడు, మహానాయకుడు నందమూరి తారక రామారావనీ పేర్కొన్నారు. కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి,అన్న నందమూరి తారక రామారావనీ ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న'ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని అభివర్ణించారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయనమ నందరికీప్రాతఃస్మరణీయుడన్నారు.కిలో రెండు రూపాయల బియ్యం,సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని తెలిపారు. ఆయన వేసిన బాట అనుసరణీయని వివరించారు. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్నట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధం ఆనంద్, మాచవరం వెంకటయ్య గౌడ్ ప్రవీణ్ కుమార్ కందూరి అంజయ్య గౌడ్ ఎర్రోళ్ల లక్ష్మయ్య అప్పన్న గారి భాస్కర్ రెడ్డి నందు,భూపతిరెడ్డి దాసరి అనంతయ్య,చిలకమర్రి కృష్ణయ్య, ఆంజనేయులు విట్యాల పాష యాదయ్య గౌడ్ గంటల శంకరయ్య, రమేష్,కొండన్నగూడ చీపిరి చంద్రశేఖర్ యాదవ్,యాదయ్య కురుమల,బకని కృష్ణయ్య వెంకటయ్య యాదవ్,ఎర్రోళ్ల రామకృష్ణ,ఎండి మహమ్మద్, వెంకటయ్య,రంగపల్లి వీరేష్ గౌడ్, ఎర్రలారు బక్కని నరేష్,అశోక్గౌడ్ చిన్న అశోక్,బక్కని శీను,బక్కని నవీన్ బక్కని,విగ్నేష్ తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మేడారంలో మంత్రివర్గ భేటీ హర్షణీయం

- **ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా మారిన చారిత్రక నిర్ణయం**
- **ములుగు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడే పూర్ణిమ**



**ఏటూరునాగారం క్రైమ్,జనవరి 18, డిడి9 వార్త**

మేడారం మహా జాతర సందర్భంగా తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశాన్ని మేడారంలో నిర్వహించడం చారిత్రకమైన, హర్షణీయమైన నిర్ణయమని ములుగు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడే పూర్ణిమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆమె మాట్లాడుతూ, ఆదివాసీ సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడే విధంగా సమ్మక్క-సారలమ్మ తల్లుల పవిత్ర ప్రాంగణంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించడం ఆదివాసీల ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించే చర్యగా అభివర్ణించారు. ఇది ఆదివాసీల రాజకీయ చైతన్యానికి కొత్త దిశను చూపిస్తుందని తెలిపారు.

ముఖ్యంగా ఆదివాసీ ముద్దుబిడ్డ, రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంత్రివర్గంలో భాగంగా ఉండి, మేడారం గడ్డపై మంత్రి హోదాలో ఈ సమావేశంలో పాల్గొనడం స్థానిక ప్రజలకు అపారమైన గర్వకారణమని పేర్కొన్నారు. ఆదివాసీలు ఏ విషయంలోనూ తక్కువ కాదని ఈ నిర్ణయం చాటిచెప్పిందన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం ప్రపంచ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన సంచలనమని మడే పూర్ణిమ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మేడారం అభివృద్ధి కార్యక్రమాల చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.

సమ్మక్క-సారలమ్మల ఘన కీర్తిని భావితరాలకు ఆదర్శంగా తీసుకెళ్లడంలో ఈ మంత్రివర్గ సమావేశానికి విశేష ప్రాధాన్యత ఉందన్నారు. పగిడిద్దరాజు, గోవిందరాజు ల పోరాట పటిమను ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమం ఆదివాసీ చరిత్రను మరింత వెలుగులోకి తీసుకువస్తుందన్నారు.

ఈ నిర్ణయంపై ఆదివాసీ సమాజం మొత్తం ఆనందం వ్యక్తం చేస్తోందని ఆమె తెలిపారు.

# పన్నూర్‌లో సోలార్ ప్లాంట్ పనులు నిలిపివేయాలి

- **RG-3 జీఎంకు పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ వినతి**



**మంథని, జనవరి 18 (డిడి 9 వార్త):**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సింగరేణి సంస్థ చేపడుతున్న సోలార్ ప్లాంట్ పనులను వెంటనే నిలిపివేయాలని పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు RG3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ, రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 420 ఎకరాల భూమిని గతంలో సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్నదని తెలిపారు. ప్రస్తుతం ఆ భూముల్లో సోలార్ ప్లాంట్ పనులు చేపడుతుండగా, ముఖ్యంగా ఫిల్టర్ బెడ్, కోదండ రామాలయం వెనుక భాగం, శ్రీలంక క్వార్టర్స్ ప్రాంగణంలోని భూముల్లో చెట్లను నరికి పనులు నిర్వహించడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

ఇప్పటికే ఓపెన్‌కాస్ట్ మైనింగ్ కారణంగా పన్నూర్ గ్రామ ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, దీనికి తోడు సోలార్ ప్లాంట్ ఏర్పాటు వల్ల రేడియేషన్ ప్రమాదం గ్రామ ప్రజలకు, శ్రీలంక క్వార్టర్స్‌లో నివసిస్తున్న సింగరేణి కార్మిక కుటుంబాలకు, పశువులకు కూడా ఎదురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే గ్రామంలో భవిష్యత్ అభివృద్ధి పనులకు అవసరమైన భూమి లేనందున, ఈ స్థలంలో MPDO కార్యాలయం, పోలీస్ స్టేషన్, MRO కార్యాలయం వంటి ప్రభుత్వ భవనాలతో పాటు ఇతర ప్రజాప్రయోజన నిర్మాణాలకు అనుమతి కల్పించాలని కోరారు.

ప్రజల ఆరోగ్యం, భద్రత, గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం కొనసాగుతున్న సోలార్ ప్లాంట్ పనులను వెంటనే నిలిపివేయాలని జనరల్ మేనేజర్ ని సర్పంచ్ చిందం మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రాన్ని అధికారులు సానుకూలంగా పరిగణించాలని పన్నూర్ గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఎన్టీఆర్ 30వ వర్ధంతి

- **నివాళులర్పించిన టిడిపి మండల అధ్యక్షులు ఆర్.పి గణేష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గణపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు ఆర్ పి గణేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, మాజీ ఎంపిటిసి వడ్లకొండ నారాయణ, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రదీప్ ముదిరాజ్ నాయకులు ముప్పిడి శంకర్, తక్కల్లపల్లి దేవేందర్రావు, సల్వాది సదయ్య, బోల్ల శ్రీకాంత్ ముదిరాజ్, బొడిగె శివ, మచ్చిక రక్షిత్ పాల్గొన్నారు.



# తప్పుడు ప్రచారం చేస్తే సహించేదే లేదు లారీ యజమానులు

**డిడి9వార్త / రామగుండం జనవరి 19:**

ఈరోజు స్థానిక గంగానగర్ లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద గత కొన్ని రోజులుగా రామగుండం ఏరియా లైన్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంధూరి శ్రీనివాస్ రెడ్డి పై మరియు ప్రస్తుత కమిటీ సభ్యులపై కడారి సంతోష్ రావు,కంది శ్రీధర్ అనే లారీ యజమానులు తప్పుడు ప్రచారం చేస్తూ,సంఘంపై నిరాధార కేసులు పెట్టి మీడియా మరియు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని సంఘం ఆరోపించింది.ఈ విషయంపై మాట్లాడిన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,"సంఘానికి వీరిద్దరూ చేసిన అన్యాయం ,దాని వల్ల సంఘానికి జరిగిన నష్టాలపై ఆధారాలతో త్వరలోనే మీడియా మిత్రుల ముందుకు వెళ్లి పూర్తి వివరాలు వెల్లడిస్తామని" తెలిపారు.అలాగే పలువురు లారీ యజమానులు మాట్లాడుతూ,"శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రస్తుత కమిటీ అధికారంలోకి వచ్చిన తర్వాత లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో బొగ్గు, యూరియా, జిప్సం లోడింగ్‌లు గణనీయంగా పెరిగాయని,వడ్ల టెండర్లు కూడా సంఘానికే దక్కాయని పేర్కొన్నారు.ఇవన్నీ పూర్తిగా ప్రస్తుత కమిటీ కృషి వల్లనే సాధ్యమయ్యాయని వారు స్పష్టం చేశారు."కడారి సంతోష్ రావు, కంది శ్రీధర్‌లు అసలు విషయాన్ని స్పష్టంగా చెప్పకుండా,కొంతమందికి ఒక విధంగా మరికొంతమందికి మరో విధంగా చెప్పి సుమారు 250 మందితో దొంగ సంతకాలు సేకరించి కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా అధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని లారీ యజమానులు ఆరోపించారు.



## న్యాయవాదులకు స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహణ

**డిడి9వార్త / రామగుండం జనవరి 19:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ గోదావరిఖని ఆధ్వర్యంలో న్యాయవాదుల కు స్నేహపూర్వకమైన క్రికెట్ మ్యాచ్ స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ వెంకట్ సచిన్ రెడ్డి హాజరై టాస్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి మానసికంగా ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ మ్యాచ్ లో తోలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రంగు శ్రీనివాస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 177 రన్నులు చేయగా మహమ్మద్ ఉమర్ జట్టు 178 పరుగులు చేసి విజయం సాధించి ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నుచ్చు శ్రీనివాస్ ని వరించింది. క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకుల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ జనరల్ సెక్రెటరీ సిరిగ సంజయ్ కుమార్ సీనియర్ న్యాయవాదులు చందాల శైలజ పెట్టం శ్రీనివాస్ కిషన్ రావు శీతకారి చంద్రశేఖర్ వరలక్ష్మి తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు మరియు బ్లూ స్టార్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ క్రీడాకారుడు కిరణ్ మరియు మ్యాచ్ అంపైర్లుగా శేఖర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ ఓ యుగ పురుషుడు


**భూపాలపల్లి జనవరి 18( డిడి 9 వార్త )**

స్వర్గీయ నందమూరి తారక రామారావు ( ఎన్టీఆర్ ) ఓ యుగ పురుషుడు, కారణజన్ముడని తెలుగు దేశం పార్టీ భూపాలపల్లి ఇంచార్జి మొక్కిరాల జనార్ధన్ రావు అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగోడి ఆత్మ గౌరవ కోసం రాజకీయ పార్టీని స్థాపించి సంచలనం సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో మార్చి 29 1982 తెలంగాణ గడ్డమీద హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీ స్థాపించి, 9 నెలల కాలంలోనే అధికారం లోకి వచ్చిన అన్న గారు.

తెలంగాణ సమాజాన్ని పట్టి పీడీస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన, మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు, బీసీ సాధికారత ఎస్సీ ఎస్టీ మైనార్టీ పథకాలు, ఆడ పడుచులకు ఆస్థి లో సమానహక్కు, మహిళా రిజర్వేషన్లు బలపరిచిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయాల కోసం పని చేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు , ఈ కార్యక్రమం లో నాయకులు అందే భాస్కరాచారి, మాచర్ల నగేష్, బయ్యన మహేందర్, బంటుపల్లి ఫాల్గుణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నెళ్లని చెప్పి ఏడాదిన్నరైనా పూర్తి చేయలే...

- మనం ఓట్లు వేస్తే అభివృద్ధి మాత్రం దుద్దిళ్ల కుటుంబానికేనా
- శంఖుస్థాపనలు చేసి మర్చిపోవడం ఎమ్మెల్యేకు పరిపాటే
- వాటర్ ట్యాంక్ ఎందుకు పూర్తి చేస్తలేరో జవాబు చెప్పాలే
- సమాజం కళ్లలో కన్నీళ్లు.. కడుపులో ఆకలి చూసిన
- చిత్తశుద్ధి ఉంటే ట్యాంకు పూర్తి చేసి నీళ్లు అందించాలే
- రాజ్యాధికారం వచ్చే వరకు మోసం చేస్తూనే ఉంటరు
- - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, జనవరి 18(డిడి 9 వార్త);

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమృత్ 2.0పథకంలో బాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో చేపట్టిన వాటర్ ట్యాంక్ను ఆరుమాసాల్లో పూర్తి చేస్తామని చెప్పిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏడాదిన్నరైనా పూర్తి చేయని ఘనత దక్కించుకున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో 2024జూలై 15న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మంథని ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ఆదివారం అసంపూర్తిగా ఉన్న వాటర్ ట్యాంక్ను స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని విశ్వబ్రాహ్మణవాడ, పోచమ్మవాడతో పాటు తదితర వీధులకు నీళ్లు అందించేందుకు కేంద్రం 50శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50శాతం నిధులతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మంథని ఎమ్మెల్యే ఆరుమాసాల్లో ట్యాంకును పూర్తి చేసి నీళ్లు అందిస్తామని ఉపన్యాసం ఇచ్చాడని ఆయన గుర్తు చేశారు. అయితే మంథని ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేయడం మర్చిపోవడం పరిపాటేనని అన్నారు. ఎమ్మెల్యేకు ఓట్లు వస్తే కొన్ని గుర్తుకు వచ్చి ఈ వాటర్ ట్యాంకును మర్చిపోవచ్చని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే మోసం అని ప్రజలకు అర్థం అయితే ఓట్లు పడవని భయం ఉంటే ఈ అలసత్వం వహించేవాడు కాదని, ఓట్లు వస్తే నోట్ల సంచులతో వచ్చి మాయమాటలు చెప్పి మళ్లీ ఓట్లు వేయించుకోవచ్చనే అహంకారం కనబడుతోందన్నారు. కులసంఘాల అన్నతమ్ముళ్లు ఆలోచన చేయాలని ఆనాడు పాలాభిషేకాలు చేసి సంబురాలు జరుపుకున్నారని, కానీ కేంద్రం ద్వారా 50శాతం నిధులున్నా కాంట్రాక్టర్ బిల్లులు సక్రమంగా రాక కట్టే పరిస్థితి కనబడుతలేదన్నారు. ఏడాదిన్నర అయినా ట్యాంక్ నిర్మాణానికి అతీగతీ లేదని, మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలో ఇలాంటి ఘనత ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 80శాతం ఉన్న ఎస్సీ ఎస్టీబీసీ మైనార్టీ అగ్రవర్ణాల్లోని పేదల ఆకలి తీరాలంటే తాము నోరు తెరువాల్సిందేనని, ప్రతి విషయంలోనూ ప్రభుత్వాన్ని మంథని ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్కు ఓట్ల మీద ఉన్న ప్రేమ ఈ ప్రాంత ప్రజలపై లేదని, ఆయనకు ఇక్కడితో ఎవరికి సంబంధాలు లేవనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ మట్టిలో పుట్టిన ఈ మట్టిని ముద్దాడిన బిడ్డగా ఈ సమాజం కళ్లలో కన్నీళ్లు, కడుపులో ఆకలి చూసిన బిడ్డగా మంథని ఎమ్మెల్యే మెడలు వంచుతామన్నారు. మనం ఓట్లు వేసి అధికారం ఇస్తే దుద్దిళ్ల కుటుంబం అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ బీసీవాదం ఎత్తుకుంటే ఆ బీసీ వాదాన్ని తుంగల్లో తొక్కడానికి పైకి రాకుండా చేయడానికి చేస్తున్న కుట్రలను బయటపెడుతామన్నారు. కులసంఘాలకు వాగులో శిలాఫలకాలు వేయడంపై మంథని ఎమ్మెల్యే క్లారిటీ ఇవ్వాలని, అలాగే ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వాటర్ ట్యాంక్ను పూర్తి చేసి తాగునీటిని అందించాలని ఆయన ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## ఆర్ జి 3 ఏరియా పరిసర భూములు రాజాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీకి కేటాయించాలి

- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**మంథని, జనవరి 18 (డిడి 9 వార్త):**

రామగిరి మండలంలోని ఆర్ జి 3 ఏరియా మెయిన్ పరిధిలో ఉన్న సెంటనరీ కాలనీ ప్రాంతంలోని భూములను సోలార్ ప్లాంట్లకు కేటాయించకుండా రాజాపూర్ గ్రామానికి R&R కాలనీ ఏర్పాటుకు వినియోగించాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంటనరీ కాలనీ పరిధిలోని శ్రీలంక క్వార్టర్స్, శిశు మందిర్ మరియు JNTUH పరిసర ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ల కోసం భూములను చదును చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. అయితే ఈ భూములు రాజాపూర్ గ్రామానికి R&R కాలనీ ఏర్పాటుకు పూర్తిగా అనువైనవని తెలిపారు. సింగరేణి సంస్థ అవసరాల నిమిత్తం రాజాపూర్ గ్రామంలోని ఇండ్లు, వ్యవసాయ భూములను సంస్థకు అప్పగించేందుకు గ్రామ ప్రజలు గతంలోనే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సమక్షంలో అంగీకారం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. దీనికి సంబంధించి ఇటీవల పబ్లిక్ నోటిఫికేషన్ కూడా జారీ కావడంతో, భవిష్యత్తులో రాజాపూర్ గ్రామానికి R&R కాలనీ ఏర్పాటు తప్పనిసరి అయిందన్నారు. అందువల్ల ప్రస్తుతం RG3 ఏరియా మెయిన్ పరిధిలోని సెంటనరీ కాలనీ ప్రాంతంలోని శ్రీలంక క్వార్టర్స్, JNTUH పరిసర భూములను సోలార్ ప్లాంట్లకు కేటాయించకుండా రాజాపూర్ గ్రామ R&R కాలనీకి కేటాయించాలని RG III ఏరియా జనరల్ మేనేజర్ను ఆయన కోరారు. ఈ డిమాండ్కు రాజాపూర్ గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి పుల్లెల కొమురయ్య, AMC డైరెక్టర్ పుల్లెల సతీష్, ఉపసర్పంచ్ కలవెన శ్రీకాంత్, వార్డు సభ్యులు కాల్వ రజత శ్రీనివాస్, పుల్లెల సుజాత, కన్నూరి శశికుమార్, ఎం.డి. హఫిజుద్దీన్, పుట్ట లక్ష్మి శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు మద్దతు తెలిపారు. రాజాపూర్ గ్రామ ప్రజల భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరియు సింగరేణి సంస్థలు తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు.

# నిరుపయోగంగా పేరూరు క్రీడా ప్రాంగణం

**డిడి9వార్త :వాజేడు, జనవరి 18:**

గ్రామ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు నిర్మించిన పేరూరు క్రీడా ప్రాంగణం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. సరైన నిర్వహణ లేకపోవడంతో మైదానమంతా గడ్డి, ముళ్లతో నిండిపోయి, ఆటలకు అనుకూలంగా లేకుండా మారింది. ఆటల కోసం ఏర్పాటు చేసిన క్రీడా సామగ్రి కూడా సంరక్షణ లేకపోవడంతో దెబ్బతిన్నది.క్రికెట్, వాలీబాల్, కబడ్డీ వంటి ఆటలు ఆడేందుకు ఆసక్తి ఉన్న యువకులు సదుపాయాల లేమితో క్రీడలకు దూరమవుతున్నారు.మైదానం సమతలంగా లేకపోవడం, శుభ్రత లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని యువత ఆందోళన వ్యక్తం చేస్తోంది.రాత్రివేళ లైటింగ్ సౌకర్యం కూడా లేకపోవడంతో క్రీడా ప్రాంగణం పూర్తిగా ఉపయోగంలేనిదిగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచే క్రీడా ప్రాంగణమే నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమని పలువురు తెలిపారు. అధికారులు, గ్రామ పంచాయతీ వెంటనే స్పందించి ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం.... సీఎం రేవంత్ రెడ్డి

- **నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు**
- **108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన**
- **162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**
- **45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన**
- **25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం**
- **19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం**
- **ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఖమ్మం జనవరి 18,(డీడీ9 వార్త):**

విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు. పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం





రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. *పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందన్నారు. ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం, ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని, కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు. విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులు

**డిడి9వార్త / రామగుండం జనవరి 19:**

డాక్టర్ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖని గాంధీనగర్ లో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గవర్నమెంట్ హాస్పటల్ లో పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ... డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పేద ప్రజల పక్షాన ముందుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన పాలనలో గొప్ప సంక్షేమాలు, మండలాలు తీసుకొచ్చి ప్రజలకి ఎంతో మేలు చేసినటువంటి నాయకులు, అదే విధంగా ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చారని, రెండు రూపాయలకి కిలోబియ్యము, పేదవారికి



జనతా వస్త్రాలు,ప్రతి గ్రామానికి కూడా కరెంటు, ఆర్టిసి బస్సులు నడిపించినటువంటి ఘనత డాక్టర్ నందమూరి తారక రామారావు కే దక్కిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా గోదావరి నదిపై అంబేద్కర్ వారధి (బ్రిడ్జి) నిర్మించినటువంటి మహానుభావుడు డాక్టర్ నందమూరి తారక రామారావు అన్నారు. నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో, నారా చంద్రబాబునాయుడు వారు చేసినటువంటి గొప్ప సంక్షేమాలు ఈరోజు గోదావరిఖని రామగుండం నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి, అదేవిధంగా కార్పొరేషన్ కార్యాలయం, కొత్త కూరగాయల మార్కెట్, న్యాయ వ్యవస్థ కొరకు సుల్తానాబాద్, మంథని పోవాల్సి వచ్చేది కానీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోదావరిఖనికి కోర్టుని తీసుకొని రావటం జరిగింది. చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీని రామగుండం నియోజకవర్గంలో ముందుకు తీసుకొనిపోతామని చెప్పి తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో కె నిమ్మకాయల ఏడుకొండలు రాష్ట్ర మాజీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టి ఎన్ టి యుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు, కొండి శ్రీనివాస్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, బేక్కం వీరేందర్ టీ ఎన్ ఎస్ ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి,పాత నర్సింగరావు కాంట్రాక్టర్ కార్మిక టి ఎన్ టి యుసి అధ్యక్షుడు పెద్దపల్లి పార్లమెంట్, నరెడ్డి స్వరాజ్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, ఖుసి నర్మదా రాష్ట్ర మహిళా నాయకురాలు, చిట్యాల అశ్విని రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాటేటి లక్ష్మి టి ఎన్ టి యుసి రాష్ట్ర అధ్యక్షురాలు, రామగిరి రాజేశ్వరి టౌన్ ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి, సుందిళ్ల స్వామి టౌన్ ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి, కామెర రాజబాబు రామగుండం నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కనకం పోషమల్లు మాజీ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువాడి ఆత్మగౌరవాన్ని చాటిన ఘనుడు ఎన్టీఆర్: బీపీ నాయక్

**బోనకల్,జవనరి18,(డీడీ9 వార్త):**

నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని చాటిన ఘనుడు ఎన్టీఆర్ అని అన్నారు,మన తెలుగు గర్వం,అన్న నందమూరి తారక రామారావు అన్నారు,వర్ధంతి ఆయన శరీరం మన మధ్య లేకపోయిన ఆయన ఆశయాలు, ఆయన స్వరం, ఆయన ప్రేమ మన గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నాయి అంటూ బీపీ నాయక్ ఆ మహానుభావుడికి శ్రద్ధాంజలి ఘటించారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నమ్మి, తెలుగు ఆత్మగౌరవాన్ని ఆకాశానికి ఎగరేసిన మొండిఘటుడు ఎన్టీఆర్ అన్నారు, రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు సంక్షేమ పథకాలు, పేదలకు అన్నం ఆయన తెచ్చిన పథకాలు ఇప్పటికీ దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి. ఆయన పేదవాడి ఆకలి బాధను తనదిగా భావించారు. అందుకే ప్రజలు ఆయన్ని అన్న అని పిలిచేవారని బీపీ నాయక్ అన్నారు.ఆయన లేకపోయిన ఆయన ఆత్మ మనలో బతికే ఉందనీ మనం అందరం కలిసి ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అని అంటూ జై ఎన్టీఆర్ అనే నినాదాలతో అభిమానులు, నాయకులు, కార్యకర్తల్లో జోష్‌ను నింపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ , జిల్లా నాయకులు మైనేని రవి,గ్రామ అధ్యక్షులు బండి రామారావుతో కలిసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఉప సర్పంచ్ కొండ, వార్డు సభ్యులు పోటు వెంకటేశ్వర్లు,అడ్వకేట్ వంశీ, వార్డు సభ్యులు మేరా సాహెబ్, గంగుల శ్రీను,నందమూరి సత్యనారయణ, గోంగూర వేంకటీ , అంతోటి శాంతి కుమార్, రావుట్ల వెంకటా చారి, పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

- పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

**బోనకల్,జనవరి 18,(డీడీ9 వార్త):**
నటసార్వభౌమ పద్మశ్రీ అవార్డు గ్రహిత స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి వేడుకలు మండల వ్యాప్తంగా తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పలు గ్రామాల్లో ఆయా గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జెండా ఆవిష్కరణ చేసి, పులిహార అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో నిలిచిపోతారని, ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నందమూరి సత్యనారాయణ,మైనేని రవికుమార్,సాధినేని హనుమంతరావు, కొంగర జగన్, మరీదు బరకయ్య, కట్టా శైలజ,తుళ్లూరు కొండలరావు, వనమా హరిబాబు,బండి రామారావు,గంగుల శీను తూము పురుషోత్తరావు,పాటిబండ్ల సుబ్బారావు మందడపు రామారావు కరివేద కనకరావు,సంద్ర ప్రసాద్,మామిళ్ళ నరసింహారావు,బంధం రంగయ్య దుగ్గీ భద్రయ్య,బోళ్ల వీరబాబు,రావూరి రామయ్య,గుడారి వెంకయ్య,పంజి దాసు,కోట గురవయ్య కంచేటి వెంకటేశ్వర్లు,మామిళ్ళ నరసింహారావు,మామిళ్ళ కొండలరావు కొమ్మినేని వెంకటేశ్వరరావు,గంగూరి రాఘవరావు,తాటి బద్రి,మల్లెబోయిన శేఖర్,చింతల లక్షణ,జిడుగు శ్రీను ,రావుట్ల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# గంధంపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో(బయ్యారం) జనవరి 18:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని టీడీపీ మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం గంధంపల్లి సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా మాజీ అధ్యక్షులు కొండపల్లి రామచందర్ రావు,ప్రేంచంద్,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వర్ధంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రజాజీవితంలో రాజకీయ నాయకుడిగానే కాదు,నటుడిగా, ప్రజానాయకుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాడన్నారు.రాజకీయాల్లో తీసుకొచ్చిన మార్పులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు,వెంకటనారాయణ,పెండ్యాల శ్రీనివాస్ రావు,నామ బాబురావు,శ్రీహరి,,గంగవత్ ప్రవీణ్,తెలుగు తమ్ముళ్ళు,పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.



# నేతకాని వర్గానికి సముచిత గౌరవం

- మేడారం ట్రస్ట్ బోర్డులో ప్రాతినిధ్యంపై హర్షం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఆదివాసీల కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ల కమిటీలో నేతకాని (నైతకాని) సామాజిక వర్గానికి చోటు కల్పించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. నేతకాని వర్గానికి చెందిన జనగాం గంగలక్ష్మిని ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి సీతక్కకు సమతా



సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తూ మేడారం జాతరలో సంప్రదాయబద్ధ సేవలందిస్తున్న నేతకాని వర్గానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డా. నగేష్ చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఆచారాల ప్రకారం వారు సమర్పించే 'సారె చీర'కు అధికారిక గుర్తింపు ఇవ్వాలన్న విజ్ఞప్తినీ పరిగణనలోకి తీసుకుంది. శనివారం మేడారం గ్రామంలో మంత్రి సీతక్క సమక్షంలో గంగలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డా. నగేష్ మాట్లాడుతూ, కాకతీయుల కాలం నుంచే ఆదివాసీలతో కలిసి జీవిస్తున్న నేతకాని వర్గానికి ఈ నియామకం చారిత్రక గౌరవమని, ఇది సామాజిక న్యాయానికి నిదర్శనమని అన్నారు.

గంగలక్ష్మి నియామకంతో తెలంగాణ వ్యాప్తంగా నేతకాని వర్గాల్లో సంబరాలు వెల్లివిరిశాయి. కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ఎండి. అఫ్సర్ పాషా, జాడి రాంబాబు తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు. 2026 మేడారం జాతరలో నేతకాని వర్గ సంప్రదాయాలకు మరింత అధికారిక గుర్తింపు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# అభివృద్ధిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

- రెండేళ్ల సమయంలో రూ.350 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం..
- మరో రూ.150 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకి జీవో లు తీసుకొచ్చాం..
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు నేతల తప్పుడు ఆరోపణలు.
- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు మీకు బుద్ధి చెప్పడం ఖాయం.. అన్ని వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**భూపాలపల్లి జనవరి 18 ( డిడి 9 వార్త )**
భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై కొందరు కావాలని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తక్షణమే మానుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఆదివారం నాడు భూపాలపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్ల సమయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో సుమారు 350 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదేవిధంగా మరో 150 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకి జీవో లు కూడా రెండు రోజుల కిందట తీసుకొచ్చామని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు మీకు బుద్ధి చెప్పి, 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించుకోవడం ఖాయమన్నారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే అనేక పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంటే, మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అభివృద్ధి పనులపై ఎవరికైనా సందేహాలు ఉంటే అధికారికంగా వివరాలు తెలుసుకోవచ్చని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని, ప్రజలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించుకోవాలని కోరారు ఈ విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, నాయకులు ఇస్లావత్ దేవన్, అప్పం కిషన్ తదితరులు ఉన్నారు .

# చలో మేడారం..

- భారీగా తరలి వెళ్లిన ఇందిరా మహిళా శక్తి సభ్యులు..
- కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

**జనవరి 18 డిడి9 వార్త వెంకటాపురం.**
మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభోత్సవానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు స్వాగతం పలికేందుకు ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు మండలాల నుంచి ఇందిర మహిళ శక్తి సభ్యులు వందల సంఖ్యలో మేడారానికి తరలి వెళ్లారు. పంచాయతీల వారీగా డ్వాక్రా గ్రూపులు, స్వయం సహాయక సంఘాల కోసం ప్రత్యేక ఆర్టిసి బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేయగా.. సేర్ఫ్ ఆధ్వర్యంలో మహిళలు ఒకే యూనిఫామ్ గా ఇందిరమ్మ చీరలు ధరించి బస్సుల్లో ప్రయాణమయ్యారు. మరోవైపు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు.. ర్యాలీగా వెంకటాపురం చేరుకొని కాంగ్రెస్ జెండాలు





ఊపుతూ.. మేడారం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికినా తుల్లూరి బ్రహ్మయ్య

- **తుల్లూరి బ్రహ్మయ్య మర్యాదపూర్వకంగా భేటీ...**



**పినపాక, జనవరి 18 (డి డి 9 వార్త) ఆర్చి..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ డైరెక్టర్ తుల్లూరి బ్రహ్మయ్య ముఖ్యమంత్రి వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఖమ్మంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి గారికి ,తుల్లూరి బ్రహ్మయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సానుకూలంగా చర్చించారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి, రైతాంగ సమస్యలు, వ్యవసాయానికి మద్దతు, గ్రామీణ మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులకు భరోసా కల్పించే విధంగా అమలు చేస్తున్న పథకాలు, పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన ఉంది అన్నారు, ఈ సందర్భంగా తుల్లూరి బ్రహ్మయ్య తెలిపారు. జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తామని తెలిపారు. పార్టీ నాయకులు ప్రజలతో నిత్యం సంప్రదింపులో ఉండి, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు.....

# భద్రాచలంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

- **తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు అన్నగారు - పార్టీలాతీతంగా నివాళులర్పించిన నేతలు**




**భద్రాచలం, జనవరి 18 (డిడి9 వార్త)**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతిని ఆదివారం భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల కూనవరం రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.

**ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం:**

భద్రాచలం పట్టణ అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు అధ్యక్షతన, 6వ వార్డు సభ్యురాలు అభినేని వినీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ సామాన్యులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు నర్రవాణి, కావూరి గోపి, పెద్దినేని లక్ష్మి పాల్గొన్నారు. అలాగే టీడీపీ రాష్ట్ర నాయకులు కొడాల శ్రీనివాసన్, కంభంపాటి సురేష్, కోనేరు రాము, అభినేని శ్రీనివాసరావు, కోనేరు దుర్గ, పోటు వెంకటేశ్వర్లు, చల్లగుల్ల నాగేశ్వరావు, రేపాక రాంబాబు, నూతలపాటి దాసయ్య, కొడాలి చంటి, గున్నం రమేష్, కొండవీటి అశోక్, కొర్లపాటి రాము, బోడెపుడి కృష్ణమూర్తి, పోటు రంగారావు, కే. రాజేంద్రప్రసాద్, వెంగమాంబ సుబ్బారావు, అక్కుల శ్రీను, గంగినేని కిరణ్ కిరీటి, మోత్కూరి వీరయ్య, బొడ్డపాటి రామారావు, చావ లక్ష్మీనారాయణ, పల్లెంటి దేశప్ప, కొండవీటి చిరంజీవి, పోటు నరేష్, దారపునేని కృష్ణ, రాజమండ్రి అచ్యుతరావు, చినిగిరి చిట్టిబాబు, దొడ్డపనేని భాస్కర్, మద్దిపాటి రాము తదితరులు పాల్గొన్నారు. టీడీపీ శ్రేణులతో పాటు జనసేన నాయకులు రాంప్రసాద్ బండి, బిజెపి నేతలు, కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, పెద్దినేని శ్రీనివాస్, దారపునేని రాంబాబు, దుద్దుకూరి సాయిబాబా తదితరులు కూడా విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నగారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని 'జోహార్ ఎన్టీఆర్' అంటూ నినాదాలు చేశారు

# భట్టి విక్రమార్క సౌజన్యంతో ఉచిత మెగా షుగర్ వ్యాధి శిబిరం

- **మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**
- **విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**



**బోనకల్,జవనరి18,(డీడీ9 వార్త):**

మధిరలో మంగళవారం యుకే ఇండియా దయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మాజీ ఎంపీ,సిని హీరో రెబల్ స్టార్ కృష్ణం రాజ్ మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,సీనియర్ నాయకులు పైడిపల్లి కిశోర్ బాబు విలేకరుల సమావేశంలో తెలియజేశారు,మధిరలోని దెందుకూరు గ్రామంలో శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని చొరవతో కుమారుడు సూర్య విక్రమాదిత్య సారథ్యంలో మధిర నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం ఈ ఉచిత శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యమానికి అన్ని మండల కేంద్రాల నుండి ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని ప్రజలంతా మెగా వైద్య శిబిరన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో సర్పంచ్లు పిల్లలమర్రి నాగేశ్వరరావు, యర్రంశెట్టి సుబ్బారావు ,మాజీ జడ్పీటీసీ సుధీర్,శాస్త్రి,జనప్రియ కుమార్,బోయినపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జరగాల్సిన ప్రజావాణి రద్దు


**డిడి 9 వార్త జనవరి 18,మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**



సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నందున, వాటితో పాటు జిల్లాలో అన్ని మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కార్యక్రమంపై అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి నిర్వహించడం లేదనీ, కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# తాటిచెట్టుపై నుండి క్రింద పడిన గీత కార్మికుడు చికిత్స పొందుతూ మృతి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం)జనవరి 18:**



గత నెల తాటిచెట్టు పై నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన బయ్యారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక కాకతీయ నగర్ కు చెందిన ఆకుల కనకయ్య కుప్పాల బండ సమీపంలో తాడిచెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో గత డిసెంబర్ 31 న ప్రమాదవశత్తు క్రింద పడి తీవ్ర గాయాలు కావడంతో, గత 18 రోజులుగా ఖమ్మంలో ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.



# రైతు బాంధవుడు.. యుగ పురుషుడు ఎన్టీఆర్..

- **వెంకటాపురంలో ఘనంగా ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలు..**
- **తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు అన్నగారు.. పార్టీలకతీతంగా నివాళులర్పించిన నేతలు..**

**జనవరి 18 డిడి9 వార్త వెంకటాపురం.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతిని ఆదివారం వెంకటాపురంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల వేపచెట్టు సెంటర్ నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు మరియు కార్యకర్తలు.. పెద్ద ఎత్తున హాజరై పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ సామాన్యులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అన్నగారిఅభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు.





# అక్రమ తూకాలపై కొరడా

- మాంసం, చేపల దుకాణాలపై దాడులు
- కొత్తగూడెం, అన్నపురెడ్డిపల్లిలో ఆకస్మిక తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘించిన 12 దుకాణాలపై కేసులు నమోదు
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: తూనికల శాఖ అధికారి మనోహర్ హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జనవరి 18 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డి పల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు. ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు.భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**మంగపేట, జనవరి 18:డీడీ 9వార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం మంగపేట మండల కమ్మ సంఘం, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగపేట మండల కేంద్రంలోని గంపోనిగూడెంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, వాడగూడెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు భవనం శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడారు. నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటి చెప్పిన మహానీయుడని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ అంకితభావంతో పనిచేశారని, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అనే నినాదాన్ని రాజకీయాల్లో ప్రవేశపెట్టిన మానవతావాది ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, పటేల్-పట్వారి వ్యవస్థ నిర్మూలన, మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, బీసీ సాధికారత, ఎస్సీ-ఎస్టీ-మైనార్టీలకు ప్రత్యేక పథకాలు, ఆడపడుచులకు ఆస్థిలో సమాన హక్కు, మహిళా రిజర్వేషన్ల బలోపేతం వంటి సంస్కరణలతో ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారని తెలిపారు.





# ఖరీదైన వైద్య పరీక్షలు నిర్వహించటం అభినందనీయం..

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్..
- ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు అనూహ్య స్పందన...
- ఉచిత పరీక్షలకు 300 మంది హాజరు..

**వైరా, జనవరి 18,(డిడి9 వార్త):**

ఖరీదైన వైద్య పరీక్షలు వైరా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తీసుకొని రావటం ఎంతో అభినందనీయమని కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరిని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అభినందించారు. వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొల్లి ఫౌండేషన్, టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదివారం అనూహ్యస్పందన లభించింది.. 300 మంది ప్రజలు ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు..వైరా పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఉచిత పరీక్షలకు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులు టీం విమలాకర్, ఫౌండేషన్ కొల్లి పౌండేషన్ వారిని అభినందించారు.. అంతేకాకుండా వైరా ఎమ్మెల్యే తాను సైతం పరీక్షలు చేయించుకున్నారు.. కార్పొరేట్ వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించటం.. పేద ప్రజల ఆరోగ్యంపై ఆ ఫౌండేషన్ లకు వున్నా అపారమైన ప్రేమ అభిమానాలకు తార్కానంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు.. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమం నిర్వహణ భారంగా భావించకుండా.. ఎంతో అంకితభావంతో కృషి చేయడం పట్ల సమాజ సేవ పై వారికున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందన్నారు..

ఈ ఉచిత వైద్య శిబిరంలో జీర్ణ వ్యవస్థకు సంబంధించి అల్ట్రా సౌండ్ అబ్డోమెన్ యు జి ఐ ఎండోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, ప్రోక్టోస్కోపి, ఫైబ్రో స్కాన్,2డి ఎకో, సి బి పి, సీరమ్ క్రియాటినిన్, ఆర్ బి ఎస్,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ ఏ జి హెచ్ సి వి టెస్టులను ఉచితంగా చేయటం జరిగింది.. . ఉదయం 7:30 గంటల నుండి 11:00 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ప్రస్తుతం వైద్యం పేదవారికి అందని ద్రాక్షగా మిగిలిందని.. పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొల్లి పౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, డాక్టర్ విమలాకర్ రెడ్డి, డాక్టర్ గౌరంగ్ ష్రాఫ్, డాక్టర్ రాజు ముషమ్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ జయంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ గోపాల్, తేజ, గిరి, రాజేష్, సందీప్, లోహిత్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర మార్కుపేడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల హరినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, సూతకాని జైపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వైరా ఎస్సై పుష్పాల రామారావు, నందిగామ మనోహర్ గూగులోతు రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం బహిరంగ సభకు భద్రాచలం నుండి భారీగా తరలివెళ్లిన సీపీఐ, యూత్ నాయకులు

- సిపిఐ 100 ఏళ్ల ప్రస్థానం: శ్రమజీవుల పక్షపాతి ఎర్రజెండా
- సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాధనపల్లి సతీష్

**భద్రాచలం, జనవరి 18 (డిడి9 వార్త)**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వంద ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ కమ్యూనిస్టు శ్రేణుల ఉత్సాహం మధ్య అట్టహాసంగా జరిగింది. ఈ చారిత్రాత్మక మహాసభకు భద్రాచలం పట్టణం నుండి ఏఐవైఎఫ్ నాయకులు, సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్మికుడు ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాతనపల్లి సతీష్ మాట్లాడుతూ, ఈ భూమి మీద కార్మికులు, కర్షకులు, పేద ప్రజలు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ జీవించే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమాలకు, పోరాటాలకు చిరునామాగా నిలిచేది భారత కమ్యూనిస్టు పార్టీయేనని ఆయన కొనియాడారు.

భారతదేశంలో కార్మికుల సంక్షేమం కోసం, పేదల అభ్యున్నతి కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిన ఘనత సిపిఐకే దక్కుతుందని సతీష్ పేర్కొన్నారు. "ప్రజల గుండెల్లో ఎర్రజెండా నిలిచి ఉంది కాబట్టే, నేటికీ దేశంలో ప్రజాస్వామ్య హక్కులు పరిరక్షించబడుతున్నాయి" అని ఆయన స్పష్టం చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, పేదల ఇళ్ల స్థలాల కోసం సిపిఐ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆ పోరాట పటిమను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో భద్రాచలం ఏఐవైఎఫ్, సిపిఐ పట్టణ నాయకులు అశోక్ కుమార్, పసుపులేటి నాగు, నారపంగు ఏసు, నాగేంద్ర, సాయి, పండు, శేఖర్, శంకర్, ఉపేంద్ర, గురుమూర్తి, సత్తిబాబు, నాగరాజు, వెంకటేష్, రాంబాబు, రవి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం వైద్య సేవలో బోడేపూడి వైద్య శిబిరం

- వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం
- 127వ నెల 425 మందికి ఉచితంగా వైద్య సేవలు

**వైరా, జనవరి 18(డిడి9 వార్త ):**

స్థానిక సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడవ ఆదివారం బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోడేపూడి వైద్య శిబిరాన్ని 127వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న 425 మంది పేద, మధ్యతరగతి ప్రజలకు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు ఉచితంగావైద్య సేవలు అందించారు. బోడేపూడి వైద్య శిబిరం ద్వారా నెల రోజులకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందిస్తున్నారు. బోడేపూడి వైద్య శిబిరంపై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు గత పది సంవత్సరాల క్రితం నుంచి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ఆహార అలవాట్లు, నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. శరీర బరువును నియంత్రించుకోవాలని, చక్కెర, స్వీట్లు, కూల్ డ్రింక్స్ మొదలైన వాటిని పూర్తిగా మానేయాలని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు, గింజలు ఎక్కువగా తినాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. శీతాకాలంలో చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా షుగర్ పేషంట్స్ గుండె సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, మాదినేని రజిని, అనుమోలు రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, తోట నాగేశ్వరరావు, హరి వేంకటేశ్వరరావు, అమరనేని కృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.